క్లుప్తంగా

పోలీసు లాంఛనాలతో జవాన్‌కు అంత్యక్రియలు



జవాన్ అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ రెడ్డిమాసి గోపాల్ (41)కు బుధవారం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హర్యానాలోని అంబాల నుంచి జవాన్ మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున ఉరవకొండకు తీసుకొచ్చారు. జవాన్ గోపాల్‌కు భార్య అనితమ్మ, పిల్లలు వారి కుటుంబ సభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం శ్మశానవాటికలో జవాన్‌కు పోలీసులు గాల్లో కాల్పులు జరిపి అంత్యక్రియలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కూడేరు: మండల పరిధిలోని ముద్దలాపురం సమీపంలో బుధవారం అనంతపురం పట్టణానికి చెందిన వెంకట్ ద్విచక్ర వాహనం అదుపు తప్పిన ఘటనలో గాయపడ్డాడు. వెంకట్ ఉరవకొండకు వెళ్లి తిరిగి అనంతపురం వస్తుండగా కుక్క అడ్డురావడంతో కింద పడ్డాడు. గాయపడిన అతడు.. స్థానికుల సహాయంతో కూడేరులోని ఆస్పత్రిలో చికిత్స పొందాడు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



బాధితులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ వీరన్నగౌడ్

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుహోళ గ్రామానికి చెందిన హసీనాబీ అనే మహిళా అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ వీరన్నగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కోసం రూ. 10 వేల నగదును మృతురాలి భర్త సులేమాన్‌కు అందజేశారు. మిగలిన మొత్తం బాధితుల బ్యాంకు ఖాతాలో జమవుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి లోకేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సర్మస్‌వలి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోమశేఖర్, నాయకులు వంశీ గౌడ్, సోమశేఖర్‌గౌడ్, నబీసాబ్, వలంటీర్లు పాల్గొన్నారు.

ముందస్తు దసరా సంబరాలు



దుర్గామాత వేషధారణలో విద్యార్థులు

బొమ్మనహాళ్: స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన చెన్నబసయ్య, రాజశేఖర్, రఫీ, ఎర్రిస్వామి, సంగప్ప, ఎంఈఓ మల్లారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దుర్గాదేవి నవరాత్రుల వేషధారణ, కోలాటం, బతుకమ్మ, కలర్స్, ఫ్రూట్స్ డే, సొసైటీ హెల్పర్స్ నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు హెచ్ఎం సుమలు దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ ఏర్పాటు

బొమ్మనహాళ్: ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల అధ్యక్షుడిగా కాలువపల్లి గ్రామానికి చెందిన పెద్దన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బాలిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మురళి, ఎర్రిస్వామి, ట్రెజరర్‌గా మహేష్, ఉప కార్యదర్శిగా తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యులుగా వన్నూరస్వామి, శ్రీనివాసులు, మహేంద్ర, కుళ్లాయిస్వామి, మధు, సంతోష్, అంజనేయులు, నాగరాజు, వినోద్‌ను ఎన్నుకున్నారు. సభ్యులను సన్మానించారు.

ఓటరు జాబితా సవరణ పక్కాగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఈఆర్ఓ కేశవ నాయుడు

బొమ్మనహాళ్: ఓటరు జాబితా సవరణ పక్కాగా చేపట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేశవ నాయుడు అన్నారు. బుధవారం ఆయన స్థానిక మండల ఎంపీడీఓ కార్యాలయంలో వీఆర్ఓలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులున్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న భరోసా



కణేకల్లులో ఆరోగ్య సురక్ష కిట్ అందిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

కణేకల్లు: 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 'జగనన్న ఆరోగ్య సురక్ష' లాంటి కార్యక్రమాలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కణేకల్లు-4 గ్రామ సచివాలయం వద్ద బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' హెల్త్ క్యాంపును విప్ కాపు ప్రారంభించారు. డాక్టర్‌లు విజయ్‌కుమార్‌నాయక్, సంధ్య, చంద్రమనోహర్, మహేంద్రలు 227 మందికి వైద్యసేవలందించారు. సర్పంచు నిర్మల అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యక్షేమాలను తెలుసుకొని, అవసరమైన చికిత్సలందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహిస్తున్నారన్నారు. 173 రకాల మందులను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. పేదల పాలిట వరప్రదాయిని అయిన ఆరోగ్యశ్రీని టీడీపీ సర్కారు నిర్వీర్యం చేసిందని కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. జగన్ సీఎం అయ్యాక ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి మళ్లీ ఆ పథకానికి పురుడు పోశారన్నారు. బెంగళూరులోని వివిధ ఆసుపత్రుల్లో ఇప్పటికే ఆర్యోశ్రీ సేవలు చేస్తున్నారని, రాయదుర్గం సమీపంలో ఉన్న బళ్లారి, చిత్రదుర్గంలో కూడా త్వరలో అమలు కానున్నాయని చెప్పారు. మన జీవితాలన్నీ బాగుండాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని కాపు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ అలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, వైస్ సర్పంచు నబీసా, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మండల జేసీఎ కన్వీనర్ హనుమంతరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ పెద్దదేవర మాబు పీరా, పెనకలపాడు సర్పంచు రామాంజినేయులు, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, నాయకులు వేమన, కెనిగుంట రామిరెడ్డి, చిన్న సర్మస్, కోకుర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం పెద్దపీట

రాయదుర్గం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో తహసీల్దార్ మారుతి టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పేషెంట్లకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. క్యాంపులో 265 మందికి ఆరోగ్యపరీక్షలు జరిపినట్లు వైద్యులు రాజేంద్ర ప్రసాద్, మాధవ్ కుమార్, తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మురహరి, నాయకులు ఎర్రప్ప, తిప్పేస్వామి, విజయ్, తిమ్మరాజు, గోవర్ధన, గ్రామదట్ల రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ కొండయ్య, ఆర్థో వైద్యులు రామ్ కిషోర్, చిన్నపిల్లల ఆర్డీటీ వైద్యులు ఓంకార్ హాజరయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

బొమ్మనహాళ్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ పద్మ, ఎంపీడీఓ షకీలా బేగం తెలిపారు. బుధవారం మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వైద్యాధికారిణులు మల్లేశ్వరి, సుల్తానా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నల్లి రామంజినేయులు, సీనియర్ నేతలు చంద్ర శేఖర్‌రెడ్డి, లోకేష్, వైస్ ఎంపీపీలు కందేపల్లి రమేష్, నాగరత్నమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, నాయకులు మనోహర్ శెట్టి, మాబుసాబ్, వీరన్నగౌడ్ తదితరులున్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం

ఉరవకొండ: జగనన్న సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ చందాచంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ తెలిపారు. బుధవారం పెద్దకొకుంట్ల పంచాయతీ-2 పరిధిలోని వై.రాంపురం గ్రామంలో జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రాయదుర్గంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప కోరారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో ఆరోగ్య సురక్ష సర్వే తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సచివాలయ ఏఎన్ఎంలు, సిబ్బంది, వలంటీర్లతో కలిసి వార్డులో పర్యటించారు.

ఇంటి ముంగిటకే వైద్య సేవలు

విడపనకల్లు: వేల్పుమడుగులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఎంపీపీ కరణం పుష్పావతి, ఎంపీటీసీ బోయ లక్ష్మీదేవి పాల్గొన్నారు. పెద్ద కొట్టాలపల్లి పీహెచ్‌సి వైద్యాధికారులు హరినాథ్‌రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, మాజీ సర్పంచు భీంరెడ్డి ఉన్నారు.

బెళుగుప్ప: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు జరుగుతుందని ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి పేర్కొన్నారు. బుధవారం తగ్గుపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 250 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసారు. 10 కేసులను ఆరోగ్యశ్రీ క్రింద రెఫర్ చేశామని బెళుగుప్ప పీహెచ్‌సీ వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంఈఓ మల్లారెడ్డి, ఎంపీడీఓ రామచంద్ర, వైద్యాధికారులు పవన్, నవ్య, ప్రియాంక, రుషికేష్ ఉన్నారు.

కంబదూరు: కురాకులపల్లిలో బుధవారం సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు ఆసియా, ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమారు 326 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్‌రాజు, ఎంపీటీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ



దర్గాహొన్నూరులో వైద్య పరీక్షల కోసం పేర్లు నమోదుకు క్యూ కట్టిన ప్రజలు



కైరేవులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

శెట్టూరు: కై రేవు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు పాల్గొన్నారు.

కుందుర్పి: వడ్డే పాళ్యంలో గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ విజయకుమారి , ఎంపీడీఓ వెంకటనాయుడు, సర్పంచ్ గోవిందమ్మ, ఎంపీటీసీలు ఈరన్న, మమత తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: కొనకొండ్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, సీనియర్ నాయకుడు నంచర్ల లాలెప్ప, స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషానాయుడు, వైద్యులు లలిత, ప్రతిమ, మారుతి ప్రసాద్, తేజశ్వి,ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్,హెల్త్ అసిస్టెంట్ పద్మావతి తదితరులున్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం



రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న కాపు భారతి

గుమ్మఘట్ట: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి తెలిపారు. మండలంలోని బీలోడు గ్రామంలో సర్పంచ్ కోట్ల ఉమేష్‌రెడ్డి అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాపు భారతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య శ్రీ ద్వారా రోగులకు అందుతున్న ఉచిత వైద్య సేవలు ఏ రాష్ట్రంలో అందడం లేదని తెలిపారు. వైద్యులు రమేష్, బాలాజీనాయక్, సందేశ్, స్పెషలిస్టు వైద్యులు ఉమామహేష్, మోహన్‌సాయిలు 328 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేత్రపల్లి సర్పంచ్ వినూత, డీఎల్‌డీఓ శంకర్, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజినమ్మ, బీలోడు రామాంజినేయులు, ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కోరిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలసిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన ఆముదం, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు నియోజకవర్గంలోని ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. బుధవారం అమరావతిలోని మంత్రి కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సాధారణ సాగు విస్తీర్ణం 1,98,563 ఎకరాలకు గాను 1,77,106 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఇందులో ఉరవకొండలో 30,339 ఎకరాలు, విడపనకల్లులో 30,205 ఎకరాలు, వజ్రకరూరులో 47,922, కూడేరులో 35,476 ఎకరాలు, బెళుగుప్పలో 33,114 ఎకరాలు సాగులో ఉన్నాయన్నారు. ఇందులో ప్రధానంగా వేరుశనగ 48,922 ఎకరాలు, కందులు 72,819 ఎకరాలు, ఆముదం 16,388 ఎకరాలు, మొక్కజొన్న 2,623 ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు. పత్తి, ఉలవ, వరి, మిరప పంటలు కుడా సాగులో ఉన్నాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఖరీఫ్‌లో ఆముదం పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారన్నారు. ఆముదం, మొక్కజొన్న పంటలు కూడా కోత దశలో ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆముదం, మొక్కజొన్న పంటల కొనుగోలుకు ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అండ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం: పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 24 మందికి సీఎం సహాయ నిధి నుంచి రూ.16,43,500 ఆర్థిక సాయం మంజూరైందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలను ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం, కంబదూరు, బ్రహ్మసముద్రం, కుందుర్పి మండలాలకు చెందిన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'ఒత్తిడి చేసి సంతకాలు'

వజ్రకరూరు: తాము తీసుకున్న రుణాలు చెల్లించినా అధికారులు బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని గడేహోతురుకు చెందిన డ్వాక్రా మహిళలు ఆనందమ్మ, కొల్లమ్మ, పద్మావతి, దుర్గమ్మ తదితరులు తెలిపారు. 20 సంవత్సరాల క్రితం సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి, హెచ్‌డీ తదితర వాటి ద్వారా రుణాలు తీసుకుని తిరిగి చెల్లించామన్నారు. వైకేపీ అధికారులు పట్టించుకోకుండా ఏకపక్షంగా రుణాలు తీసుకున్నట్లు ఒప్పుకోవడంతో పాటు మళ్లీ రుణాలు చెల్లించాలంటూ బలవంతంగా సంతకాలు సేకరించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వైకేపీ ఏపీఎం గుణశ్యాం మాట్లాడుతూ.. రికార్డులను పరిశీలించడానికి ఎల్‌సీలు, సీసీలు గడేహోతురు గ్రామానికి వెళ్లడం జరిగిందని తెలిపారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం

కళ్యాణదుర్గం: స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఈ. రాఘవేంద్రకు మల్లవరపు రాజేశ్వరరావు కవితా పురస్కారం లభించింది. తాను రచించిన 'కల్లంచుల బువ్వ'కవిత్వానికి ఈ పురస్కారం అందుతుందన్నారు. ఈనెల 29న విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతి అందిస్తార్నారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

గుమ్మఘట్ట: పూలకుంట క్రాస్ వద్ద రెండు ఇసుక టిప్పర్లను పోలీసులు బుధవారం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బ్రహ్మసముద్రం మండలం అజ్జయ్య దొడ్డి రీచ్ వద్ద నుంచి ఇసుకను గుట్టు చప్పుడు కాకుండా కర్ణాటకకు తరలిస్తున్నట్లు సమాచారం. రీచ్ నుంచి వేపులపర్తి, పూలకుంట మీదుగా కర్ణాటకకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఇందులో పోలీసుల హస్తం ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై ఎస్ఐ సునీతను ఫోన్‌లో వివరణ కోరగా రెండు టిప్పర్ల ఇసుకను పట్టుకున్నది వాస్తవమేనన్నారు. వారిని విచారిస్తున్నట్లు ఆవేశంతో చెప్పడం విశేషం.

కర్ణాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్: ఒంటిమిద్ది వద్ద కర్ణాటక మద్యం విక్రయిస్తూ ఓ వ్యక్తి సెబ్ పోలీసులకు పట్టుబడ్డాడు. అందిన ముందస్తు సమాచారంతో బుధవారం ఉదయం సెబ్ ఒంటిమిద్ది ప్రాంతంలో అనంతపురం సెబ్ సీఐ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎస్ఐ కృష్ణానాయక్, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో గంగాధర్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు. 384 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



వీడియో కాన్ఫరెన్సులో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి

రాయదుర్గంటౌన్: మున్సిపాలిటీల్లో క్లాప్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పురపాలకశాఖ కమిషనర్, సంచాలకులు(సీడీఎంఏ) కోటేశ్వరరావు సూచించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్లతో సీడీఎంఏ వీడియో కాన్ఫరెన్సులో పురపాలక సంఘం పరిధిలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాయదుర్గం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ క్లాప్ నిర్వహణ, నాలుగేళ్ల నుంచి చేపడుతున్న మేజర్ పనులు, ఇతరత్ర అన్ని విషయాలపై క్షుణ్ణంగా విచారిస్తూ పని తీరు, గ్రౌండింగ్‌పై అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. జగనన్న నగర బాటలో భాగంగా రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులెవరూ నష్టపోకుండా చూసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

'పేదోడి ముఖంలో చిరునవ్వు'



అధికారులతో మాట్లాడుతున్న విప్ కాపు

రాయదుర్గం: పేదోడి సొంతింటి కల సాకారం చేసి వారి ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ జయచంద్ర ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులతో జగనన్న ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడుతూ పట్టణంలోని 14 జగనన్న లేఔట్లలో 3,185 ఇళ్లు మంజూరు కాగా, లక్ష్యం మేరకు 1,484 ఇళ్లు పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు పేదల సంక్షేమానికి తూట్లు పొడిచాడని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో కంటే మెరుగ్గా ఒక్కో గృహానికి రూ.1.80 లక్షలతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉండే సభ్యులకు అదనంగా రూ. 35 వేల రుణం ఇప్పించాన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

నేడు గృహ ప్రవేశాల పండుగ

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలోని 14 జగనన్న లేఅవుట్లలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగనుంది. కణేకల్లు రోడ్డు గౌడ లేఅవుట్ వద్ద గల జగనన్న కాలనీలో గురువారం ఉదయం 10 గంటలకు సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ జయచంద్ర తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు హాజరవుతున్నట్లు చెప్పారు.

ఫోన్ చేసినా స్పందించరా?

- వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం



ట్రాన్స్‌కో ఏఈ గౌస్‌ను ప్రశ్నిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు

కూడేరు: ఫోన్ చేసినా జూనియర్ లైన్‌మెన్లు (జేఎల్ఎం), ఎంపీఈఓలు, విలేజ్ అగ్రిఅసిస్టెంట్లు (వీపీఏ)లు స్పందించడం లేదు. మీరు స్పందించకపోతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని పలవురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ట్రాన్స్‌కో ఏఈ గౌస్, ఏఓ విజయ కుమార్‌ను ప్రశ్నించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. పలు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయక పోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కొర్రకోడు, చోళసముద్రం మీదుగా పి.నారాయణపురానికి బస్సును ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కరుట్లపల్లి, కూడేరులోని స్కూల్స్‌లో మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టడం లేదు. ఈ విషయాన్ని పలువురు పిల్లల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. మీరు పర్యవేక్షణ చేయకుండా ఏమి చేస్తున్నారని ఎంఈఓ చంద్రశేఖర్‌ను జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, కరుట్లపల్లి సర్పంచ్ ఓబుళమ్మ ప్రశ్నించారు. మీ వసతి గృహాన్ని తనిఖీ చేశా. మీరు అందుబాటులో లేరు. పిల్లలకు రుచికరంగా, నాణ్యతగా భోజనం పెట్టించాలని బాయ్స్ హాస్టల్ వార్డెన్ గురుప్రసాద్‌కు సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఏయే పనులు కల్పిస్తున్నారో సర్పంచులకు చెప్పకపోతే ఎలా అని నిలదీశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి, ఏపీఎం రాజశేఖర్, హౌసింగ్ ఏఈ శేఖర్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

కుందుర్పి : బాలురతో సమానంగా బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్డీటీ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ సూచించారు. బుధవారం కుందుర్పిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా ఆమె మాట్లాడారు. స్పెయిన్ స్పాన్సర్ ఎలాండా, ఆర్డీటీ సుబ్బారావు , డబ్ల్యూఆర్పీ సూర్యనారాయణ, ఎంఈఓ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : ఎస్ కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఏటీఎల్ ఆదినారాయణ, హెచ్ ఎం మల్లికార్జున, ఏటీఎల్ బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖాసీంబీ తదితరులున్నారు.

కళ్యాణదుర్గం: ఆర్డీటీ ఆధ్వర్యంలో బుధవారం ఏటీఎల్ మీనాక్షి ఆధ్వర్యంలో స్థానిక కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. అంతకు ముందు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. హెచ్ఎం శ్రీనివాసులు, ఆర్డీటీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు అవనికే వెలుగు

బెళుగుప్ప: ఆడపిల్లల చదువు అవనికే వెలుగు అని ఆర్డీటీ సెక్టార్ ఏటీఎల్ సురేంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎస్ఓ నాగరత్న అధ్యక్షతన అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరిగింది. హెచ్ఎం వెంకటప్రసాద్ పాల్గొన్నారు.